నేటి విద్యలు తెలివితేటలనె పెంచె
కొంచెమైన బుద్ధి కలుగ బోదు
కోటి విద్యలుండి బుద్ధి లేకున్నచో
ఫలమదేమి వాని విలువ దేమి!

ప్రేమస్వరూపులారా!

ప్రాకృతమైన జగత్తునందు తెలివితేటలను బుద్ధిని సమానముగా పాటించి నిత్య జీవితములో బుద్ధి అనగా తెలివితేటలు అని అర్థము కల్పిస్తూ వస్తున్నారు. కాని ఇది సరియైన అర్థము కాదు. బుద్ధి అనగా తెలివితేటలు అని అర్థము చెప్పుటము విరుద్ధము. ఈ విషయమై అనేక పరిశోధనలు సల్పి విక్రమాదిత్యుడు బుద్ధికి మేధాశక్తికి ఉన్న వ్యత్యాసము ఏమిటని పెద్ద సభలను జరుపుతూ వచ్చాడు. అనేకమంది కవులు, పండితులు, విద్వాంసులు, మేధాశక్తి గలవారు ఇందులో పాల్గొన్నారు. 'మహోన్నతమైన విద్వాంసులారా! బుద్ధిశక్తికిని, మేధాశక్తికి ఉన్న వ్యత్యాసము ఏమిటో తెలిపి నను ఆనందపరచవలసిందని' ప్రార్థించాడు. ఈ రెండింటి యందు ఏది ఉత్తమమైనది, ఏది ఘనమైనది. ఏది సరియైనది వెల్లడి చేయ మన్నాడు. ప్రవేశించిన పండితులందరు మేధాశక్తి కంటె బుద్ధి సర్వోత్కృష్టమైనదని చెప్పారు. బుద్ధి యొక్క సౌజన్యము, సౌభ్రాతృత్వము మేధాశక్తికి లేదని వారు నిరూపించారు. విక్రమాదిత్యునికి ఆశ్చర్యం వేసింది. మేధాశక్తికి, బుద్ధికి ఎట్టి భేదము లేదని పూర్వము తాను విశ్వసించాడు

బుద్ధి ఐదు అంశములతో కూడినది. చాలా విలువైనది. దీనికి తెలివితేటలనే పదము సార్థకము కాదని వివరించారు. ఒకటి శ్రద్ధ. రెండవది ఋతము, మూడవది సత్యము నాల్గవది యోగము, ఐదవది మహత్తరమైన శక్తి. ఈ ఐదు శక్తులతో కూడినది బుద్ధి. కేవలము లౌకికమైన, భౌతికమైన, ప్రాకృతమైన, లోకసంబంధమైన తెలివితేటలను పెంచేది మేధాశక్తి. మేధాశక్తి గలవానికి అన్నీ సందేహములే. ఒక్క క్షణమైనా విశ్వాసముతో జీవించలేడు. ఈ మేధాశక్తితో జీవించేవానికి అమితమైన అహంకారము ఉంటుంది. అహంకారము ఎక్కడుందో అక్కడ

ఆత్మ తత్త్వము మరుగున పడిపోతుంది. తద్వారా బుద్ధిని శక్తి హీనము గావిస్తుంది. కనుక తెలివితేటలు గొప్ప విద్వాంసుల లక్షణము కాదు. కానీ దురదృష్టవశాత్తు ఈనాటి యుగములో మేధాశక్తి గలవాడు గొప్పవాడని భావిస్తున్నారు. అతను గొప్ప మేధాశక్తి గల వాడని గౌరవిస్తున్నారు. కానీ ప్రాచీన కాలమందు మేధాశక్తి గల వారిని ఎవరు కూడా చేర్చుకునే వారు కాదు. కేవలము బుద్ధి గల వారినే గౌరవించేవారు.

మొట్టమొదటిది శ్రద్ధ. శ్రద్ధ అనే దానికి రెండర్థము లుంటున్నాయి. ఆసక్తి, స్థిరత్వము. ఈ రెండు కూడినదే శ్రద్ధ. కేవలము ఆసక్తి ఉండినంత మాత్రమున చాలదు. ఆ ఆసక్తిపైన సక్రమమైన విశ్వాసముండాలి. ఆసక్తి, స్థిరత్వము రెండు ఉండినదే బుద్ధి. బుద్ధి యొక్క ప్రభావమే ఋతము. దీని యొక్క ప్రభావము ఏమిటి? త్రికాలములందు దాని ఆచరణ సత్యమైన విశ్వాసమా కాదా అనే నిర్ణయము చేసుకోటం, త్రికరణ శుద్ధికి ఋతమని పేరు. తలంపు, మాట, క్రియ ఈ మూడు పరిశుద్ధమైనవిగా ఉండినప్పుడు దీనికి ఋతమనే పేరు సార్థకమవుతుంది. ఋతము యొక్క తత్త్వము చక్కగా గుర్తించి వాక్కు రూపమున వెల్లడి చేసేదే సత్యము. త్రికరణ శుద్ధి పరిపూర్ణముగా విశ్వసించి పలికే పలుకు నకే సత్యమని పేరు. చూచింది చూచినట్లుగా విన్నది విన్నట్లుగా, చేసినది చేసినట్లుగా చెప్పటం సత్యము కాదు. దీనిని నిజము అని చెప్పవచ్చును. కానీ సత్యమునకు, నిజమునకు చాలా వ్యత్యాసము ఉన్నది. ఋతము యొక్క తత్త్వము వాక్కు రూపములో వెల్లడి చేసేదే సత్యము.

నాల్గవది యోగము. యోగమనగా ఏమిటి? అనేక రకమైన యోగములుంటున్నాయి లోకములో. కానీ పతంజలి యోగ సూత్రములు పురస్కరించుకొని యోగః చిత్తవృత్తి నిరోధకః అనగా సమస్త ఇంద్రియములను స్వాధీన పరచుకోటమే యోగము. మానవుని యొక్క సర్వ శక్తులు తన ఆధీనము నందుంచుకోటమే యోగము. దృష్టిని అదుపులో పెట్టుకోటమే యోగము శ్రవణమును అదుపులో పెట్టుకోటమే యోగము. వాంఛలను అదుపులో పెట్టుకోటమే యోగము. వాక్కును అదుపులో పెట్టుకోటమే యోగము, కోరికలను అదుపులో పెట్టుకోటమే యోగము. ఐదు ఇంద్రియముల తత్త్వము అదుపులో పెట్టుకోటమే యోగమన్నారు. అయితే మాట్లాడాలి. మాటలను వదర కూడదు. త్రికరణ శుద్ధి అయిన సత్యము ద్వారా మాట్లాడాలి. అసత్యమైన దానిపై మనము వాదోపవాదములు వేయకూడదు. తెలియని దానిపై వాదోపవాదములు వేయటము

21069603

కేవలము అజ్ఞానము. ఈ వాదోపవాదముల వల్ల ద్వేషము పెరుగుచుంది. గాని ఐక్యత పెరగదు. వాదించుకుంటూ పోయినప్పుడు అది వైరముగా మారిపోతుంది. కనుక విద్యార్థులు ఇంద్రియ నిగ్రహమును అత్యవసరంగా విశ్వసించాలి. ఈ వయస్సు చాలా పవిత్రమైన వయస్సు. దివ్య వయస్సు. భవిష్యత్తుకు రాజమార్గము. రాజమార్గము నిర్మించే వయస్సు. నేటి యువకులే భవిష్యత్తులో భారత ఉద్ధారకులు. విద్యార్థులకు ఇంద్రియ నిగ్రహము మొదటి పాఠము.

శ్రద్ధతో ఋతముతో సత్యముతో యోగముతో సమ్మిళితమైన స్వరూపమే మహత్తరమైన శక్తి. భగవత్స్వరూపమే మహత్తరమైన శక్తి. అట్టి మహత్తర శక్తియందే త్రికరణ శుద్ధి ఉంటుంది. ఆ దివ్యత్వము పైనే సత్యము ప్రకాశిస్తుంది. కనుకనే సత్యమే దైవము అన్నారు. ఇంతే కాదు శ్రద్ధ కూడా దైవ స్వరూపమే. ఎందుకనగా 'శ్రద్ధావాన్ లభతే జ్ఞానం' దాని వలనే జ్ఞానం లభిస్తుంది. జ్ఞానము ఏవరు? దైవ స్వరూపమే. సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ అన్నారు. కనుక సత్యం భగవత్స్వరూపమే, ఋతము భగవత్స్వరూపమే. శ్రద్ధ భగవత్స్వరూపమే. మహత్తరమైన యోగ శక్తి భగవత్స్వరూపమే. ఈ ఐదింటికి బుద్ధి ప్రధాన నిలయము దీనిని పురస్కరించుకొనియే వేదమునందు బుద్ధి గ్రాహ్య మతీంద్రియము అన్నారు. బుద్ధి ఇంద్రియాతీతమైనది. ఇంద్రియాతీతమైన బుద్ధిని మేధాశక్తితో పోల్చుటము సరియైనది కాదు.

బుద్ధికి మేధాశక్తికి ఉన్న వ్యత్యాసము విద్యార్థులు గుర్తించాలి. తెలివితేటల చేత మంచి 'O' grade రావచ్చు. తెలివితేటల చేత వాదోపవాదములు జరుప వచ్చు. తెలివితేటల చేత మంచి ప్రసంగములు చేయవచ్చు. ఇవన్నీ లోక సంబంధమైనవి. ప్రాకృతమైన విద్యలే. ప్రవృత్తి మార్గములే. కాని బుద్ధి నివృత్తి తత్త్వము. బుద్ధికి ఉండిన సమీపత్వము మరు చక్కగా గుర్తించాలి. అడుగు భాగమున ఉన్నది దేహము. దేహమునకు పై భాగమున ఉన్నది senses. ఈ senses కు పై భాగములో నున్నది mind. mind పై భాగములో నున్నది బుద్ధి. బుద్ధికి పై భాగములో నున్నది ఆత్మ. ఆత్మకు అత్యంత సమీపములో నున్నది బుద్ధి. బుద్ధి తత్త్వము ఆత్మ ద్వారానే ప్రకాశిస్తున్నది. ఆత్మ యొక్క ప్రతిబింబమే బుద్ధి. అట్టి పవిత్రమైన బుద్ధిని పవిత్రమైన కృత్రిమమైన మేధాశక్తితో పోల్చుటం తప్పు. ఈ తెలివితేటలు ఇంద్రియములకతీతమైనవి కాదు. ఇంద్రియములతో కూడినవి. కాని బుద్ధి ఇంద్రియాతీతమైనది. ప్రాకృతమైన ఉపాధికి మాత్రమే తెలివితేటలు పనికి వస్తాయి. ఈ ఉపాధి భేదముండినంత వరకు ఏకత్వమనే ఆత్మతత్త్వము

మనకు అర్థము కాదు.

ఒక శ్రీమంతుడు ఒక గొప్ప భవనము కట్టాడు. ఆ భవనములో bed room, drawing room, kitchen, dining hall, bathroom అన్నీ పెట్టారు. మధ్యలో గోడలు ఉండటం చేత భాగములన్నీ విడి రూములుగా తయారయ్యాయి. dining room కి drawing room కి wall ఉంది. ఈ wall తీసి వేసిన హాలుగా ఉంటుంది. అదే విధముగా అన్ని గోడలు తీసి వేసిన ఒకే హాలుగా తయారౌతుంది. అదే ఏకాత్మ తత్వమైన విశాలమైన ఆనందము. మనము ఉపాధులందు అనేక భేదములు కల్పించుకుంటున్నాము. ఒక ఇంటి యజమాని ఉన్నాడు. కుమారుడు నాన్నా అని పిలుస్తాడు. భార్య వచ్చి my dear husband అంటుంది. grand son వచ్చి my dear grand father అంటాడు daughter-in-law వచ్చి my dear father inlaw అంటుంది. అనేకమంది అనేక సంబంధములు పెట్టుకుంటున్నారు. కాని యజమాని ఒక్కడే. అదే విధముగా ఈ సంబంధ బాంధవ్యములు దేహ ఉపాధులచే కలిగినవే గాని ఆత్మ తత్వమునకు సంబంధించినవి కాదు. ఏకాత్మ తత్వాన్ని మనం విశ్వసించినప్పుడు ఈ భేదములన్నీ అంతర్థానమై పోతాయి. కనుక మనము ఈ దేహాభిమానము వదులుకోటానికి ప్రత్యేకమైన సాధనలు చేయనక్కరలేదు. దేహము ఒక గోడ వంటిది. ఇది కేవలము నెగటివ్ లోపల పాజిటివ్ అనే వైబ్రేషన్స్ చేరి అనేక రకములుగా దీనిని ఆడిస్తున్నది. ఒక గడియారము మాదిరి ఉంటున్నది. కీ ఇస్తే ముల్లులు తిరుగుతాయి. కీ ఇవ్వకపోతే ముల్లులు తిరగవు. ముల్లులు తిరగక మనం టైము చెప్పలేము. అదే రీతిగా దేహమనే గడియారమునకు life అనే కీ ఇవ్వటం వలనే చేతులు, కళ్ళు, ముక్కు తమ తమ పనులు చేస్తున్నాయి.

మొన్న చెప్పాను గాయత్రీ మంత్రములో భూర్భువస్సువః. భూః అనగా దేహసంబంధము materialisation. అది నెగటివ్. ఇది పదార్థములతో ఏకమైనదే. ఈ దేహము ఎట్లా ప్రారంభించింది. iron, soap, సున్నము, ఫాస్ఫరస్, water అన్నీ చేరి దేహము తయారైంది. భూః అనగా పదార్థముల చేరిక. అదే భూలోకము. భువః భూలోకమును నడిపించే శక్తి life force vibration ఈ రెండింటిని సరైన మార్గములో నడిపింప చేసేదే radiation ప్రజ్ఞానం. దీనినే వేదము ప్రజ్ఞానం బ్రహ్మ అని ఉచ్చరించింది. ఈ ప్రజ్ఞానమనే radiation ఉండటం చేత, life అనే vibration materialisation దేహము పని చేస్తున్నది. భూలోకము, భువర్లోకము సువర్లోకము అంటే ఎక్కడో మనకు కనిపించనివి కాదు. సర్వము మనయందే ఉంటున్నాయి. ధర్మము మనయందే ఉంటున్నది.

జగత్తంతా మనయందే ఉంటున్నాది. దైవత్వము మనయందే ఉంటున్నాది. దానవత్వము మనయందే ఉంటున్నాది. మానవత్వము మనయందే ఉంటున్నాది. పశుత్వము కూడా మనయందే ఉంటున్నది.

అన్నింటికిని మూలాధారము మన సంకల్పములే. కనుక సత్సంకల్పములు మనము అభివృద్ధి పరచుకోవాలి. సత్సంకల్పములు ఎక్కడనుంచి వస్తాయి. బుద్ధి ద్వారా మనకు లభ్యమవుతాయి. మంచి సంకల్పములు లేకుండా మాట్లాడితే బుద్ధి హీనుడంటారు. బుద్ధి లేనివాడు పశువు అని. బుద్ధి గలవాడు త్రికరణ శుద్ధి గలవాడు. అతను మేధావి అని చెప్పకూడదు. ఇవన్నీ ప్రాకృతమైన పదములు. జగత్ వ్యాపారమునకు సంబంధించిన పదములు. ఈ అన్నింటికిని అతీతమైనది, భగవంతుని నియమము లోపల తు.చ. తమ కర్తవ్యము తాము నిర్వర్తిస్తుంటాయి. అన్నింటికి ఏకాత్మ తత్వము ఒక్కటే ఆదర్శము. దేహమే సరైన ఉదాహరణము. ఎట్లా? మనసు సంకల్పించుకొంది. ఎక్కడకు వెళ్లాలని. ఈ సంకల్పము పురస్కరించుకొని పాదములు కదలి అక్కడికి వెడుతున్నాయి, సంకల్పముల చేత పాదములు కదలుతున్నాయి. తరువాత ఆపని చేయాలని సంకల్పించుకున్నంత మాత్రమున చేతులు అందులో ఐక్యమై పని చేస్తున్నాయి. నేను ఫలానావాడిని చూడాలని సంకల్పించుకొన్న తక్షణమే కన్నులు అతనిని చూస్తున్నాయి. టేపురికార్డు వినాలని సంకల్పించిన తక్షణమే చెవి టేపురికార్డు వింటుంది. భోజనము చేయాలని సంకల్పించుకున్నప్పుడు తక్షణమే భోజనము చేస్తున్నది నోరు. చేతులు, కాళ్లు, కళ్లు నోరు అన్నీ సంకల్పములననుసరించి ఆశ్రయించే పోతున్నాయి. తమ తమ కర్తవ్యములు తాము నిర్వర్తిస్తున్నాయి. వినే చెవి పలుకుటకు ప్రయత్నించదు. పలికే నోరు వినటానికి ఏమాత్రము ప్రయత్నించదు. పలికే నోరు పలికే పనే చేస్తుంది. చెవులు కేవలం వినటం మాత్రమే చేస్తుంది. తమ తమ కర్తవ్యములు నిర్వర్తించుకోకుండా దారి తప్పినప్పుడు జీవితమే వ్యర్థమై పోతుంది. ఒకానొకప్పుడు మిగిలా ఇంద్రియములన్నీ విరుద్ధముగా వడవటానికి ప్రయత్నించాయి. ఎన్నో శ్రమలు పడి మేము మధురమైన పదార్థములు సంపాయిస్తుంటే నోరు ఒక్కటి మాత్రమే తింటున్నది. మాకు ఏందుకివటం లేదు. సంపాయించేది మేము భుజించేది నోరా! పొమ్మని ఒకరి సొమ్ము ఇంకొకరిది. అన్నారట. ఇవన్నీ తమ తమ పనులు స్తంభింప చేశాయి. ఏమైపోయింది దేహమే కృశించి పోయింది. ఈ దేహములో ఒక్కొక్క అంగమునకు ఒకొక్క ప్రక్రియ బోధించి తద్వారా కూడ తమ తమ కర్తవ్యములను తాము నిర్వర్తించాలని శాసించాడు భగవంతుడు.

ఈనాడు లోకములో దేహములోని ఇంద్రియములు తమ తమ కర్తవ్యములు పాటిస్తున్నాయి కానీ మానవుని మనస్సు తన కర్తవ్యము తాను పాటించటం లేదు. ఒకవైపున మంచిది కాదని చెబుతున్నాది మనసు, దానినే చేయిస్తున్నాది మనసు. చెడ్డని చెప్పుటము దానినే తిరిగి చేయించటము ఇదిసరైన లక్షణమా? కనుక మనస్సు లక్షణము పిచ్చికోతి వంటిదన్నారు. body is like water bubble. ఎప్పుడు పగులుతుందో. mind అనేది mad monkey. కనుక don't follow the body, don't follow the mind follow conscience నీ ఆత్మతత్వమునే అనుసరించు. అప్పుడే నీవు పరమమైన దానిని నీవు అనుభవిస్తావు. ఈనాటి మానవులు తమ తమ కర్తవ్యములను తాము నిర్వర్తించక చెడు మార్గములో ప్రవేశించటం చేత అనేక అశాంతులకు గురైపోతున్నారు. తాము అశాంతి పొందటమే కాక జగత్తుకు అశాంతి నందిస్తున్నారు. ప్రతి వ్యక్తి తమ తమ కర్తవ్యములను తాము నిర్వర్తించాలి. దీనినే work is worship. ప్రతి పని భగవత్సేవగా భావించాలి. కానీ తాము ఆవిధంగా భావించటము లేదు. చెప్పుటం ఒకటి చేయటం మరొకటి. మనస్యేకం, వచస్యేకం, కర్మణ్యేకం మహాత్మనాం. బుద్ధికి ఉన్న ఐదు అంశములలో చివరిది మహత్తరము. ఆ మహత్తర శక్తి ఎట్లా వస్తుంది? మూడింటి ఏకత్వము చేతనే మహత్తరమైన శక్తి వస్తుంది. మనసన్యత్, కర్మణ్యన్యత్, వచస్యన్యత్ దురాత్మనాం. శ్రద్ధ, ఋతము, సత్యము, యోగము, మహత్తరము ఈ ఐదు అంశములతో కూడినది పవిత్రమైన బుద్ధి. ఈ బుద్ధియే గాయత్రీమంత్రమందు ధియో యోనః ప్రచోదయాత్. సూర్యప్రకాశము చేత ఈ జగత్తు నావరించిన చీకటి ఏవిధముగా అంతర్ధానమైపోతుందో అదే విధముగా బుద్ధి యొక్క ప్రకాశము వికసించినంత మాత్రమున మన అజ్ఞానము దూరమైపోతుంది. బుద్ధి యొక్క ప్రకాశమునకు ఏది ఆధారము? ఆత్మ విశ్వాసమే. ఈ ఆత్మవిశ్వాసము అభివృద్ధి పరచుకోవాలి. అది లేక ఏ చిన్న దానిని మనము సాధించలేము. తనను కూడా తాను నమ్మలేడు ఆత్మవిశ్వాసము లేకపోతే. జీవితమే అయోమయంగా మారిపోతుంది. అస్తవ్యస్తంగా మారిపోతుంది. నేను మానవుడను అనే విశ్వాసము తాను విశ్వసించాలి.

ఉపనిషత్తులందు మానవుడు నమ్మకము కలవాడని చెప్పాయి. ఈనాడు వ్యక్తి అంటే నమ్మకము లేకుండా పోతున్నాది. పశువులకు యజమానిపై నమ్మకము ఉంటున్నాది. కుక్క యజమానిని ఆప్యాయంగా చూస్తుంది. కాని ఈనాటి మానవునే నమ్మలేక పోతున్నాడు. నాలుగు దినములు మానవునే నమ్మలేని మానవుడు నారాయణుని ఏవిధముగా నమ్మగలడు. మానవుని నమ్మినప్పుడు

21069608

భగవంతుని నమ్మటానికి వీలవుతుంది. నాలుగు దినములు బ్రతికినా నారాయణునిపై విశ్వాసముతో బ్రతకాలి. ఆ విశ్వాసమును పెంచుకోటానికి తగిన శ్రద్ధ తీసుకోవాలి. శ్రద్ధ రెండు పదములతో కూడినది. ఆసక్తి, స్థిరత్వము రెండు చేరినప్పుడే శ్రద్ధ మనకు బయలుదేరుతుంది. నాకు భగవంతుని కావాలని ఆసక్తి ఉంటుంది. ఆసక్తికి తగిన స్థిరత్వము కావాలి. అప్పుడే ఈ విధమైన దివ్యత్వము ప్రాప్తిస్తుంది.

విద్యార్థులారా మీకు తెలియని విషయములు ఎన్నో ఉంటున్నాయి. నేర్చుకోవలసినవి ఎన్నియో ఉంటున్నాయి. ఈనాడు బుద్ధికి, మేధాశక్తికి ఉన్న వ్యత్యాసము మీరు గుర్తించండి. అదే విధముగా, మనస్సుకు, సంకల్పములకు ఎంతో వ్యత్యాసము ఉంటున్నది. మనస్సు తెల్లని వస్త్రము వంటిది. మనస్సు చాలా పవిత్రమైనది కాని దుస్సంకల్పముల చేత మనస్సు అపవిత్రమై పోతున్నాయి. తెలుపు సహజ స్వరూపము. దీనిని అనేక విధములుగా ఉపయోగపెట్టుకోటం చేత నల్లగా మారిపోతున్నది. నల్లగా మారిన వస్త్రమును మనము చాకలికి వేస్తున్నాము. చాకలి మాలిన్యము తీసి తిరిగి తెచ్చాడు. మనము ఏమంటున్నాము. చాకలి దీనిని తెల్లగా చేశాడు అంటున్నాము. దీనికి తెలుపు చేసే శక్తి వానికి లేదు. తెలుపు దీని స్వభావము. స్వస్వరూపము. ఉన్న మాలిన్యమును తీసి తీసుకువచ్చాడు. అట్లే మన మనస్సు శుద్ధమైన తెలుపు. విషయ వాసనల చేత మనమే మాలిన్యము చేసుకుంటున్నాము. దైవచింతన అనే రాతికి వేసి కొట్టినప్పుడు మలినం విడిపోతుంది. అదే శ్రద్ధ. ఆ విధమైన శ్రద్ధను విశ్వాసమును మనం పెంచుకోవాలి. శ్రద్ధ విశ్వాసము రెండు ఉండినప్పుడు సాధించనిదే ఉండదు లోకములో. దేనినైనా సాధించవచ్చు. చంద్రమండలమైనా చేరవచ్చు. సూర్యమండలమునైనా చేరవచ్చు. ఏమిటి ఆ సూర్యమండలము? తేజస్సును అందించి లోకమునకు ఉపకారము చేసే ఆ సూర్యుడు కాదు. 'చంద్రమా మనసో జాత చక్షోః సూర్యో అజాయత'. మన దృష్టియే సూర్యుడు. ఈ దృష్టిని మనము చేరవచ్చు అదే పవిత్రమైన దృష్టి. సుదర్శనమనే పేరు పెట్టారు దీనికి. అనగా మంచి దర్శనము. మకరి అనేక రకములుగా చిక్కిన గజమును హింసిస్తుంటే గజము ప్రార్థిస్తున్నది నారాయణుని 'ఠావుల్ దప్పెను, మూర్ఛ వచ్చె, తనువున్ డస్సెన్ శ్రమంబయ్యెడిన్, రావే ఈశ్వర కావవె వరద సంరక్షించు భద్రాత్మకా!' అన్నారు. హృదయపూర్వకంగా ప్రార్థించాడు గజరాజు. గజరాజు ఎవరూ ఏనుగు కాదు. మన మదమే గజము. మదగజము శక్తిని కోల్పోయి దైవమువైపు మరల్చింది. భగవంతుడు అటువైపు చూచాడు. ఆ చూపే సుదర్శన చక్రంగా మారిపోయింది. సూర్యుని తేజస్సు

మన నేత్ర స్వరూపము. ఈ ప్రకాశము నేత్రములో లేదు. ఈ నేత్రములో రెండు చేరినాయి. లోపల వెలుపల రెండింటి ( ప్రకాశమే మన దృష్టి. సూర్యుడు చక్కగా ప్రకాశిస్తున్నాడు. ప్రకాశించు సూర్యుని లోపల కన్నులు మూసుకో ఏమీ కనిపించదు. సూర్యప్రకాశములో కన్నులు మూసుకుంటే కన్నులు కనిపించాలి కదా. కనిపించదే! కారణం ఏమిటి? నీయందున్న సూర్యుడు ఆ సూర్యునితో ఏకం కావాలి. లేకపోతే అది ఏకత్వం కాదు. కాని చీకటి గదిలోకి పోయి కన్నులు తెరచి చూడు ఏ పదార్థములు కనిపించవు. కారణం ఏమిటి? ఆ చీకటి రూములో సూర్యరశ్మి లేదు. సూర్యరశ్మి లేక కన్ను దృష్టి లేదు. కన్ను దృష్టి సూర్యుని వెలుగు రెండు చేరినప్పుడే పదార్థము చూడగలుగుతున్నాము. కన్నులు తెరవాలి. సూర్యకాంతి ఉండాలి. రెండింటి యొక్క ఏకత్వము కావాలి. అప్పుడే పవిత్రమైన బుద్ధిగా రూపొందుతుంది. ఈ పవిత్రమైన బుద్ధి ప్రకాశము చేత చూడగలము. దృష్టి కన్నులలో లేదు. శ్రవణము చెవులలో లేదు. వాక్ నాలుకపై లేదు. అన్నింటి వెనుక ఒక దివ్యశక్తి ఆధారంగా ఉంటున్నది. ఒక మనిషి మరణించాడు. మరణించిన దేహములో కన్నులున్నాయి. కాని చూడగలుగుతున్నాడా? మరణించిన వానికి చెవులు కూడా ఉంటున్నాయి వినగలుగుతున్నాడా? లేదు. కారణం ఏమిటి? ఇంద్రియములున్నాయి గాని లోపల దివ్యశక్తి లేకుండా పోయింది. కన్నులుండి చూడలేకపోతున్నారు. చెవులుండి వినలేకపోతున్నారు. కారణం ఏమిటి? మనస్సు యొక్క తత్వము మాలిన్యమై పోయింది.

ఒకానొక సమయంలో సూరదాసు దగ్గరకు కృష్ణుడు వచ్చి 'సూరదాసు! నీకు నన్ను చూడాలని ఉందా? నీకు దృష్టి అనుగ్రహిస్తాను' అన్నాడు. సూరదాస్ చెప్పాడు 'కన్నులున్న వారందరు నిన్ను చూడగలుగుతున్నారా?'

కన్నులుండియు సుద్దులై కళ్యాణకరమైన
నీ మూర్తి దర్శింప నేరరైరి.
చెవులుండి చెవిటులై అతి మనోహరమైన
నీ గానమాలింప నేరరైరి.

ఎందుకు చెవులు బాటలవలె ఉంటున్నాయి. కానీ నీ మురళీగానము వినగలుగుతున్నారా? కన్నులున్నాయి. కేవలము పత్తికాయలవలె ఉన్నాయి. అందరు నిన్ను చూడగలుగుతున్నారా? నిన్ను చూడగలిగే కన్నులు కావాలి. నీ వేణుగానము వినే చెవులు కావాలి. అంతేగాని చర్మ చక్షువులు అక్కరలేదు. అదే నిజమైన జ్ఞానము. అదే నిజమైన వైరాగ్యము. కనుక దివ్యమైన భావము మనం పొందాలనుకుంటే మొట్టమొదట

బుద్ధి యొక్క తత్వము మనం గుర్తించాలి. ఈ బుద్ధి యందే సర్వము ఉంటున్నది. Divine will free will, అనేది ఒక్క దైవమునకే ఉంటున్నది. మరొకరికి లేదు. Self అంటే ఎవరు? దైవమే. అద్వైత శక్తియే. సర్వుల యందు దైవశక్తి ఉంటున్నది. కాని అది వారు దైవశక్తిగా విశ్వసించటం లేదు. తమ శక్తిగా భావిస్తున్నారు. అదే అజ్ఞానము. అదే మూర్ఖత్వము. సర్వశక్తులందు దైవశక్తి ఒకటి ఇమిడి ఉంటున్నది.

అట్టి దివ్యశక్తి తెలుసుకోవాలంటే ఆసక్తి, స్థిరత్వము ఈ రెండు మొట్టమొదట ఉండాలి. దైవముపైన ఆప్యాయత ప్రేమ మనకు పెరగాలి. ఆ ప్రేమ ఎట్లా ఉండాలి? గాలికి ఆడినట్లుగా ఉండకూడదు. గడియారం పెండ్యులము మాదిరి ఉండకూడదు. స్థిరమైనదిగా ఉండాలి. అప్పుడే ఆ అనుగ్రహమునకు పాత్రుడు కాగలడు. కనుక విద్యార్థులు తెలుసుకొనవలసిన చిన్న చిన్న విషయాలెన్నో ఉంటున్నాయి. చాలా మంది అనుకుంటారు, స్వామి చెప్పినవే చెప్పుతున్నారు అని. చెప్పినవే చెప్పాలి మరి. మీరు నేర్చుకొనేంత వరకు చెప్పినవే చెప్పాలి. దినము తిన్న కడుపుకే మీరు తినటం లేదా? పొద్దున్న తిన్నారు కదా సాయంకాలం ఎందుకు అనుకోకూడదు. నిన్న తిన్నాను కదా యీ పొద్దు ఎందుకు అనుకోకూడదు. ఎందుకనగా తిన్నది జీర్ణించుకొని పోతున్నది. తిన్న కడుపుకే తింటున్నాము. కడిగిన ముఖమునే కడుగుతున్నాము. విన్న విషయము తిరిగి ఎందుకు వినకూడదు. దాన్ని ఆచరణలో పెట్టి ఆనందమును అనుభవిస్తే విన్న విషయము మీకు అక్కరలేదు. ఆచరణలో పెట్టేంత వరకు చెప్పిందే చెప్పాలి. ఒక చిన్న విషయము. చాలా మంది చిన్న పిల్లలకు A, B, C, D లు నేర్పిస్తుంటారు. 1st standard లో కొన్ని spellings నేర్పిస్తారు. MILK అని చెప్పాలంటే MILK అని అనేక పర్యాయములు చెప్పాలి. ఆ విధంగా అనేక పర్యాయములు ఉచ్చరించినప్పుడే milk spelling అర్థమవుతుంది. మీకు spelling, meaning తెలిసేంత వరకు, అర్థమయ్యేంత వరకు చెప్పుతూరావాలి. చెప్పినది చెప్పినా నిత్యనూతనంగా ఉంటాయి. ఆ సత్యమును మీరు చక్కగా గుర్తించటం లేదు. గాయత్రీ మంత్రము ఎన్నిపర్యాయములు చెప్పాను. ఒక పర్యాయము చెప్పినది మరొక పర్యాయము వ్యత్యాసముగా ఉంటుంది. అదే సాయి యొక్క గొప్పతనము. నిత్యనూతనమైన పదములు. ఎప్పటికప్పుడు నూతనముగా ఉంటుంది. మాటలు మాత్రమే కాదు నేను కూడా నిత్యనూతనంగా ఉంటాను. అదే దైవత్వము. నిత్యనూతనమే దైవత్వము. మీరు కూడా నిత్యనూతనంగా ఉండాలి. పాతని రోతని మీరు హృదయములో చేర్చుకోరాదు. ఎప్పుడు ఆనందములో ఉండాలి. అదే దైవత్వములో ఉండినందుకు ఫలితము.

21069404

where is happiness. happiness is union with god. రెండు చేరినప్పుడే happiness వస్తుంది. నిజముగా దైవచింతన లేని ముఖములు చూడండి. కృత్రిమంగా సినిమాలో నవ్వినట్లు నవ్వవచ్చునేగానీ వారిముఖము castor oil ముఖంలా ఉంటుంది. దైవానుగ్రహమునకు పాత్రులైన వారి ముఖము చక్కగా కళకళలాడుతూ ఉంటుంది. దైవత్వముతో కూడిన వానికి దైవకళ ఉట్టిపడుతుంది. అదే దైవత్వమునకు గుర్తు. ఆ అంశము దానిపై పడింది. ఆ కిరణము దానిపై పడింది. కనుకనే ప్రకాశిస్తూ ఉంటుంది. దైవానుగ్రహమునకు పాత్రులు కావాలంటే శ్రద్ధ విశ్వాసము కావాలి. ఒక ladder కు విశ్వాసము క్రింద, పైన ప్రేమ. పైన క్రింద ఆధారము లేకపోతే ఆ ladder ను మనం ఎక్కలేము. మొట్టమొదట విశ్వాసము, ప్రేమ రెండు ఉంటే మనం దేనినైనా సాధించవచ్చు. ఎక్కడికైనా వెళ్ళు.

అడవులందున్న ఆకసమున నున్న
పట్టణమున నున్న పల్లెనున్న
గుట్టమీద నున్న నట్టేట బడి యున్న

ఎక్కడ ఉన్నా నీ వెంటనే జంటనే కంటనే ఉంటున్నాడు. అట్టి దివ్యమైన భావమును మీరు అభివృద్ధి పరచుకోవాలి.